## తండాలను పంచాయతీలుగా గుర్తించిన ప్రభుత్వం : ఎమ్మెల్యే రాములునాయక్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

కొణిజర్ల, జూన్19: సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీలుగా గుర్తించి నిధులు కేటాయించడం గిరిజనులకు వరమని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. రాజ్యాతండాలో రూ.25 లక్షలతో నిర్మింప తలపెట్టిన సీసీరోడ్లకు సోమవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారని, గిరిజన పల్లెల అభివృద్ధి భవిష్యత్‌లో కూడా కేసీఆర్‌తో మాత్రమే సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు మూడ్ సురేశ్, బానోత్ అనూష, మౌలానా, చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపులేని విద్యాసంస్థలు మూసివేయాలి

సత్తుపల్లి, జూన్ 19 : సత్తుపల్లిలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను మూసివేసి సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. సత్తుపల్లిలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నారాయణ విద్యాసంస్థ పేరిట నడుపుతున్న పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు వెంకటేశ్, ప్రభాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బదిలీ జీఎంకు అధికారుల సన్మానం




జీఎం రమేశ్‌ను సన్మానిస్తున్న సింగరేణి అధికారులు

సత్తుపల్లి, జూన్ 19 : కొత్తగూడెం ఏరియా జీఎంగా విధులు నిర్వహిస్తున్న జక్కం రమేశ్ కార్పొరేట్ జీఎం సీపీపీగా బదిలీ అయ్యారు. సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం వోసీల్లో అధికారులు, ఉద్యోగులు, యూనియన్ బాధ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్, ఏజీఎం(పర్సనల్) శ్యామ్యూల్ సుధాకర్, వెంకటాచారి, నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజినీర్ లక్ష్మణమూర్తి, రమణారావు, మేనేజర్లు నర్సింహారావు, రామకృష్ణ, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు మున్నూరుకాపుల వినతి

కారేపల్లి,జూన్ 19 : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మున్నూరుకాపు సంఘనాయకుడు తహసీల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గ కన్వీనర్ పగడాల మంజుల మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది పేదరికంలో మగ్గుతున్నారని, ఉపాధి లేక నిరుద్యోగులు,కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింహారావు, రామారావు, సుధాకర్, రమేశ్,నరేందర్, శ్రీను, వెంకటేశ్వర్లు, సత్యం, సురేశ్, సర్వయ్య, నూకల శ్రీధర్, కావేటి నాగేశ్వరరావు, జానకి రామారావు, చందనూరి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పోడుభూమి పట్టాలివ్వాలి



కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

పెనుబల్లి, జూన్19: మండలంలో పోడు సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ వీ పీ గౌతమ్ తెలిపారని ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర చొరవతో సోమవారం కలెక్టర్‌ను కలిసి మాట్లాడారు. కొన్నేళ్లుగా పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు అందించాలని కలెక్టర్‌ను కోరారు.







కల్లూరు : మొక్క నాటుతున్న జడ్పీటీసీ అజయ్‌కుమార్, వేంసూరు : కల్లూరుగూడెంలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పెనుబల్లి : వీ ఎం బంజరలో ..

# ఊరూరా హరితదినోత్సవం

కల్లూరు, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోచవరం, గోకవరం గ్రామాల్లో సోమవారం ఘనంగా హరితోత్సవం నిర్వహించారు. జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గోకవరంలో హరితవనాన్ని ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటి మాట్లాడుతూ కేసీఆర్ ముందుచూపుతో ఏర్పాటు చేసిన అన్ని కార్యక్రమాలు ప్రతి సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయన్నారు.

వేంసూరు, జూన్19: హరితోత్సవంలో భాగంగా సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కల్లూరుగూడెంలో సంపద వనాన్ని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సంపదవనంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలను నాటారు.

పెనుబల్లి, జూన్19: ప్రతి పంచాయతీలో సోమవారం హరితహార కార్యక్రమాన్ని చేపట్టారు. దేశంలో ఎక్కడా లేని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహార కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టి అడవులు పెంచే విధంగా కృషి చేస్తున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

కామేపల్లి,జూన్ 19 : హరితహారం దినోత్సవాన్ని సోమవారం కామేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ లకావత్ సునీత, ఎంపీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి,జూన్ 19 : హరిత దినోత్సవం సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,సిబ్బంది మొక్కలు నాటారు. ఉసిరికాయలపల్లి గిరిజన బాలుర వసతి గృహంలో ప్రధానోపాధ్యాయుడు నామా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి మొక్కలను నాటారు. సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ ఉద్యోగులు కలిసి హరితహారం మొక్కలు నాటారు.



వైరారూరల్ : మొక్క నాటుతున్న మదన్‌లాల్

తల్లాడ, జూన్19: హరితోత్సవం సందర్భంగా సోమవారం అన్ని గ్రామపంచాయతీల్లో మొక్కలు నాటారు. తల్లాడలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, కలకొడిమలో జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, మల్లవరంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్ హరితోత్సవంలో మాట్లాడారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### ఆకుపచ్చని తెలంగాణ సీఎం ధ్యేయం : బానోతు మదన్‌లాల్

వైరారూరల్, జూన్19 : ఆకుపచ్చని హరిత తెలంగాణనే ధ్యేయంగా సీఎం కేసీఆర్ భావితరాల భవిష్యత్‌కు భరోసా ఇచ్చే విధంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. వల్లాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో మొక్క నాటి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెముచ్చు శారమ్మ, ఉప సర్పంచ్ వేమూరి కల్యాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







కామేపల్లి : మొక్కలు నాటుతున్న పోలీస్‌సిబ్బంది, కారేపల్లి : మొక్కలు నాటుతున్న అధికారులు,ప్రజాప్రతినిధులు, తల్లాడ : అంబేద్కర్‌నగర్‌లో మొక్క నాటుతున్న సర్పంచ్

## నేడు విద్యా దినోత్సవం

తల్లాడ, జూన్19: మండలంలో మంగళవారం జరిగే మన ఊరు–మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు రెడ్డిగూడెం, 8.30 గంటలకు మల్లారం పాఠశాలల్లో జరుగు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

వేంసూరు, జూన్19: విద్యా దినోత్సవంలో భాగంగా రాయుడుపాలెం, శంభునిగూడెం పాఠశాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం మన ఊరు– మన బడి కార్యక్రమంలో పాల్గొంటారని ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు.

## జక్కంపూడికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే

తల్లాడ, జూన్19: బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి సత్యం గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దీవెల కృష్ణయ్య, ముvvా మురళి, కేతినేని చలపతిరావు, ఇంజం కృష్ణార్జున్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

## వల్లాపురం, పాలడుగులో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ పర్యటన



గ్రామస్తులతో మాట్లాడుతున్న మదన్‌లాల్

వైరారూరల్, జూన్19 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసేందుకు మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టారని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. వల్లాపురం, పాలడుగు గ్రామాల్లో సోమవారం గడప గడపకు పర్యటించి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా పరిపాలన చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్లమోతు శ్రీనివాసరావు, నర్సింహారావు, ఇరుపార్శపు భాస్కర్‌రావు, కోసూరి రామకృష్ణ, తూములూరి మురళి, వేల్పుల నారాయణ, మేడూరి రామారావు, కొమ్మినేని గోవిందరావు, మాదినేని దుర్గాప్రసాద్, యాకూబ్‌అలి, తుమ్మల రాణాప్రతాప్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, కోసూరి రామకృష్ణ, కృష్ణంరాజు, కిలారి కిరణ్‌కుమార్, యర్రగాని అర్జున్, గుమ్మా నాగయ్య, కారుకొండ బోసు, మడుపల్లి కృష్ణ, ఫ్రాన్సిస్, నల్లగొండ నాని, వడ్డెపురి రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

కల్లూరు, జూన్ 19 : చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కూలీలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు వారం రోజుల సరిపడే మజ్జిగ ప్యాకెట్లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జినుగు శ్రీనివాసరావు, కంచిపోగు యశోద, వెంకటనర్సమ్మ, కార్యదర్శి నాగశేషారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భగుడిలో నంది విగ్రహం చోరీ

వైరారూరల్, జూన్19 : శనివారం అందులో అమావాస్య నంది విగ్రహం అపహరించడంతో గ్రామంలో తీవ్ర కలకలం చోటు చేసుకున్నది. ఆలయ అర్చకులు తెలిపిన వివరాల ప్రకారం వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో వైరా నది ప్రక్కన ఉన్న పురాతన శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయంలో రోజులాగే నైవేద్యం సమర్పించడానికి ఆదివారం ఉదయం వెళ్లారు. ముఖ మండపం తలుపుతో పాటు గర్భగుడి తలుపుల తాళాలను గుర్తు తెలియని దుండగులు నంది విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు. సర్పంచ్ దేవస్థాన అధికారులకు సమాచారం అందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మార్కెట్ కమిటీ సహాయ కార్యదర్శి బదిలీ

కల్లూరు, జూన్ 19 : కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న తాడేపల్లి కిరణ్ బదిలీపై దమ్మపేట మండలం గ్రేడ్–3 కార్యదర్శిగా వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించి మంచిపేరు, గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.